SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

RNI APTEL / 2018/76380

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 46 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | గురువారం 07-05-2026





## ఏపీకి 'క్యారియర్' కిక్..
## రూ.1000 కోట్లతో ఏసీల తయారీ ప్లాంట్

- ఏపీకి మరో భారీ విదేశీ పెట్టుబడి
- శ్రీసిటీలో ఏసీల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న క్యారియర్
- రూ.1000 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ.. 3000 మందికి ఉపాధి
- నేడు పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేశ్
- మూడు దశల్లో 2028 నాటికి పూర్తికానున్న ప్రాజెక్ట్

# ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు

## కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయనున్న ముఖ్యమంత్రి



- గురు, శుక్రవారాల్లో రాష్ట్ర సచివాలయంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్
- బెస్ట్ ప్రాక్టిసెస్‌ను ప్రజెంట్ చేయనున్న పలువురు కలెక్టర్లు, ఎస్పీలు
- అభివృద్ధి-సంక్షేమం-గ్రోత్ ఇండికేటర్లపై సమీక్షించనున్న సీఎం
- ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు అనే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది.
- దీన్ని పక్కాగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమావేశమవుతున్నారు.
- క్రమం తప్పకుండా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు.

ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు అనే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. దీన్ని పక్కాగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు

## ఈ నెల 9న బెంగాల్ లో కొలువుదీరనున్న బీజేపీ ప్రభుత్వం




- పశ్చిమ బెంగాల్ లో బీజేపీ ఘన విజయం
- ఠాగూర్ జయంతి నాడు ప్రమాణస్వీకారం
- సీఎం పదవికి రాజీనామా చేయాలని మమతను కోరనున్న గవర్నర్



### శస్త్రచికిత్స తర్వాత తొలిసారి

## బయటకొచ్చిన పవన్ కల్యాణ్

- దివంగత మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు నివాళి
- హైదరాబాద్‌లో నాదెండ్ల చిత్రపటానికి పుష్పాంజలి
- మంత్రి నాదెండ్ల మనోహర్, కుటుంబ సభ్యులకు పరామర్శ
- గత నెలలో అనారోగ్యం కారణంగా రాలేకపోయిన పవన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శస్త్రచికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్నాక తొలిసారిగా మిగతా..2లో

### వైఎస్సార్సీపీ కీలక నేతలతో

# సజ్జల రామకృష్ణారెడ్డి జూమ్ కాన్ఫరెన్స్

## ఒక్కో రాష్ట్రంలో 90 లక్షలకు పైగాలో తొలగించడం జరిగింది.

- పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యకులు, ఎమ్మెల్యే / సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు (కో-ఆర్డినేషన్), రాష్ట్ర కార్యదర్శులు (కో-ఆర్డినేషన్) మెంబర్లతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి జూమ్ కాన్ఫరెన్స్
- ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా సవరణ)పై మనం మరింత అప్రమత్తంగా ఉండాలి.



పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యకులు, ఎమ్మెల్యే / సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు (కో-ఆర్డినేషన్), రాష్ట్ర కార్యదర్శులు (కో-ఆర్డినేషన్) మెంబర్లతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి జూమ్ కాన్ఫరెన్స్ఈ సమావేశంలో శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ఏమన్నారంటే...ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా సవరణ)పై మనం మరింత అప్రమత్తంగా ఉండాలి. 175 అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు దీనిపై మరింత అవగాహన పెంచుకోవాలి. అందుకు అవసరమైన టెక్నికల్ నాలెడ్జ్ ను మిగతా..2లో



## రేవంత్ ఇచ్చిన హామీలకు.. ఇప్పుడు చేస్తున్న పనులకు పొంతన లేదు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్న ఈటల
- బిల్లులు అందక కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన
- మమత అహంకారానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని వ్యాఖ్య



## రైతును రాజు చేసేంత వరకు విశ్రమించం ... పొంగులేటి

- లక్ష రూపాయల రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వం పదేళ్ల సమయం తీసుకుందన్న పొంగులేటి
- గతంలో వరి వేస్తే ఉరి అనే పరిస్థితి ఉండేదన్న మంత్రి
- సన్న వడ్లకు బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని వెల్లడి

హైదరాబాద్: తమది రైతు పక్షపాత ప్రభుత్వం అని మిగతా..2లో

## తమిళనాడు సీఎం పదవికి స్టాలిన్ రాజీనామా

### అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఘోర పరాజయం



- నటుడు విజయ్ టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరణ
- స్టాలిన్ రాజీనామాను ఆమోదించి ఆపద్ధర్మ సీఎంగా కొనసాగాలని కోరిన గవర్నర్
- సొంత నియోజకవర్గం కొళత్తూరులోనూ ఓటమి పాలైన స్టాలిన్

# ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే ముందు మూడు మార్గాలు!

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో హంగ్ ఫలితాలు

- తమిళనాట రాజకీయ ఉత్కంఠ..
- 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా తమిళగ వెట్రి కళగం (టీవీకే)
- మెజారిటీకి 10 సీట్ల దూరంలో నిలిచిన టీవీకే
- ప్రభుత్వ ఏర్పాటుకు మూడు ప్రత్యామ్నాయాలపై ఆ పార్టీ కసరత్తు
- చిన్న పార్టీలు, ఏఐఏడీఎంకే మద్దతు కోసం ప్రయత్నాలు



తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్కంఠభరిత ఫలితాలు వెలువడ్డాయి. 234 స్థానాలున్న అసెంబ్లీలో ఏ పార్టీకీ స్పష్టమైన మిగతా..2లో

# పర్యాటకంతో ఆదాయం

## రూ.4 కోట్లతో పెనుకొండలో రెండు ఎకో పార్కుల నిర్మాణం

- త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభం
- భారీ ఎన్టీఆర్ విగ్రహం కూడా రిజర్వాయర్ లో ఏర్పాటు
- రూ.450 కోట్లతో శీరన్నకొండపై ఇస్కాన్ ఆధ్యాత్మిక కేంద్రం




వివరాలు 2లో..

రాయలసీమను టూరిజం హబ్ గా అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో పెనుకొండ ప్రాంతాన్ని కూడా పర్యాటకంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.

## మమత, స్టాలిన్ ఓటమిపై ఒవైసీ కీలక వ్యాఖ్యలు



- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ద్వారా భారీగా ముస్లిం ఓట్లు తొలగించారన్న ఒవైసీ
- బెంగాల్‌లో 31 లక్షల ఓట్లు గల్లంతయ్యాయన్న ఎంఐఎం అధినేత
- ఓట్ల తొలగింపు వల్లే ప్రతిపక్షాలు ఓటమిపాలయ్యాయని వ్యాఖ్య

# ఢిల్లీలో కూడా ఇలాగే గెలిచారు

### బెంగాల్‌లో బీజేపీ గెలుపుపై స్పందించిన కేజ్రీవాల్

- మోదీ వేవ్ ఉన్నప్పుడే ఢిల్లీ, బెంగాల్‌లో బీజేపీ గెలవలేకపోయిందన్న కేజ్రీవాల్
- మోదీకి ప్రజాదరణ తగ్గుతున్న సమయంలో ఎలా గెలిచిందని ప్రశ్న
- ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేస్తోందని ఆగ్రహం



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించడంపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఢిల్లీ తర్వాత, బెంగాల్‌లో కమలం పార్టీ విజయంపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీకి ప్రజాదరణ తగ్గుతున్న మిగతా..2లో

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



## తమిళనాడు సీఎం పదవికి స్టాలిన్ రాజీనామా

తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. తమిళనాడు ప్రజల తీర్పును గౌరవిస్తున్నట్టు తెలిపారు. నిన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో, దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న ద్రావిడ పార్టీలకు భారీ షాక్ తగలడం తెలిసిందే. స్టాలిన్ సమర్పించిన రాజీనామా లేఖను తమిళనాడు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ మంగళవారం ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించాలని స్టాలిన్‌ను గవర్నర్ కోరారు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెత్రి కళగం (టీవీకే) పార్టీ ఈ ఎన్నికల్లో అనూహ్యమైన విజయం సాధించి, రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గాను టీవీకే 108 సీట్లు గెలుచుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్కుకు కేవలం 10 సీట్ల దూరంలో నిలిచింది. మరోవైపు, అధికార డీఎంకే కేవలం 59 స్థానాలకే పరిమితమై తీవ్ర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్రంలో కొత్త రాజకీయ శకానికి నాంది పలికాయి. ఈ ఎన్నికల్లో స్టాలిన్‌కు వ్యక్తిగతంగానూ ఊహించని పరాభవం ఎదురైంది. తన కంచుకోటగా భావించే కొళత్తూరు నియోజకవర్గంలో టీవీకే అభ్యర్థి వి.ఎస్. బాబు చేతిలో ఆయన 8,795 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఓట్ల శాతం పరంగా చూస్తే, టీవీకే 32 శాతానికి పైగా ఓట్లు సాధించగా, డీఎంకే 24.19 శాతం, అన్నాడీఎంకే 21.22 శాతం ఓట్లతో సరిపెట్టుకున్నాయి. ఎన్నికల ఫలితాలపై స్టాలిన్ స్పందిస్తూ, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఓటమిని అంగీకరిస్తూనే, గెలిచిన పార్టీతో తమ కూటమికి ఓట్ల శాతంలో తేడా చాలా స్వల్పమని పేర్కొన్నారు. "డీఎంకే నేతృత్వంలోని కూటమికి ఓటు వేసిన ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మా కూటమికి 1.54 కోట్లకు పైగా ఓట్లు వచ్చాయి. గెలిచిన పార్టీతో ఓట్ల తేడా కేవలం 3.52 శాతం మాత్రమే. తమిళనాడు ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని నేను బలం అని భావిస్తున్నాను" అని ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. కాగా, డీఎంకే మిత్రపక్షాల నేతలు బుధవారం స్టాలిన్‌తో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. మరోవైపు, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మిత్రపక్షాల కోసం టీవీకే ప్రయత్నాలు ప్రారంభించనుంది.

## ఈ నెల 9న బెంగాల్ లో కొలువుదీరనున్న బీజేపీ ప్రభుత్వం

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన బీజేపీ... ప్రభుత్వ ఏర్పాటుకు ముహూర్తాన్ని ఖరారు చేసింది. నోబెల్ గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా మే 9వ తేదీన నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య వెల్లడించారు. ఠాగూర్ ఆశీస్సులతో రాష్ట్రంలో ఒక నూతన శకాన్ని ప్రారంభించాలనే ఉద్దేశంతోనే ఈ తేదీని ఎంచుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈరోజే ఎన్నికల ఫలితాలకు సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఈసీ అధికారులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి అందజేయనున్నారు. రేపు సీఈసీ ఈ పత్రాలను గవర్నర్ ఆర్.ఎన్.రవికి సమర్పించనున్నారు. అనంతరం రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రస్తుత ముఖ్యమంత్రి మమతా బెనర్జీని రాజీనామా చేయాల్సిందిగా గవర్నర్ ఆహ్వానిస్తారు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే వరకు మమతా బెనర్జీ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా తన విధులను కొనసాగిస్తారు. ప్రభుత్వ ఏర్పాటుకు ముహూర్తం ఖరారైనప్పటికీ, బెంగాల్ పీఠాన్ని అధిరోహించబోయే ఆ 'కీలక నేత' ఎవరనే దానిపై బీజేపీ అధిష్ఠానం ఇంకా రహస్యాన్ని మెయింటైన్ చేస్తోంది. మరో రెండు రోజుల్లో ఈ ఉత్కంఠకు తెరపడే అవకాశం ఉంది. సీఎం రేసులో సువేందు అధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ఎన్నికల్లో సీఎం మమతా బెనర్జీని నందిగ్రామ్ లో ఓడించిన సువేందు.. ఈసారి ఎన్నికల్లో ఆమెను భవానీపూర్ లోనూ చిత్తు చేశారు.

## మమత, స్టాలిన్ ఓటమిపై ఒవైసీ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా భారీ స్థాయిలో ఓట్ల తొలగింపు జరగడం వల్లే ప్రతిపక్షాలు ఓటమి పాలయ్యాయని ఆయన విశ్లేషించారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో సుమారు 31 లక్షల మంది ముస్లిం ఓటర్ల పేర్లు జాబితా నుంచి గల్లంతయ్యాయని, ఇది మమతా బెనర్జీపై తీవ్ర ప్రభావం చూపిందని ఆరోపించారు. మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన భవానీపూర్ నియోజకవర్గంలో కూడా ఇదే తరహాలో ఓట్లు తొలగించారని ఆయన పేర్కొన్నారు. తమిళనాడులో కూడా ఇదే వ్యూహం అమలు జరిగిందని ఒవైసీ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తన సొంత నియోజకవర్గమైన కొళత్తూరులో ఓడిపోవడానికి ఓటర్ల గల్లంతు కూడా ఒక కారణమని ఆయన విశ్లేషించారు. కేవలం కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఓటు హక్కును కాలరాయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఆయన మండిపడ్డారు. ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియపై ప్రతిపక్షాలు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే ఎన్నికల ఫలితాలు తారుమారయ్యాయని, బీజేపీ విజయం వెనుక ఇటువంటి సాంకేతిక వ్యూహాలు ఉన్నాయని ఒవైసీ ఈ సందర్భంగా విమర్శించారు.

## ఏపీకి 'క్యారియర్' కిక్.. రూ.1000 కోట్లతో ఏసీల తయారీ ప్లాంట్

అమరావతి: ఏపీ పారిశ్రామిక రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ప్రపంచ ప్రఖ్యాత ఎయిర్ కండిషనర్ (ఏసీ) తయారీ దిగ్గజం 'క్యారియర్' రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.1000 కోట్ల వ్యయంతో అత్యాధునిక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ పరిశ్రమకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు (బుధవారం) శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

మూడు దశల్లో నిర్మాణం.. 3000 మందికి ఉపాధి

సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని శ్రీసిటీ పారిశ్రామికవాడలో 39 ఎకరాల విస్తీర్ణంలో క్యారియర్ తన నూతన ప్లాంట్‌ను నిర్మించనుంది. మొత్తం రూ.1000 కోట్ల పెట్టుబడిని 2028 నాటికి మూడు దశల్లో పెట్టనుంది. దేశంలో ఏసీలతో పాటు హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ (ఎహెచ్‌వీఏసీ) ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడమే లక్ష్యంగా ఈ యూనిట్‌ను స్థాపిస్తోంది. అత్యాధునిక మౌలిక వసతులు, స్మార్ట్ తయారీ టెక్నాలజీతో ఈ ప్లాంట్‌ను తీర్చిదిద్దనున్నారు. దీనివల్ల ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి.


భారత్‌లో కార్యకలాపాల విస్తరణ

అమెరికాకు చెందిన క్యారియర్ సంస్థకు భారత్‌లో ఐదు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఇప్పటికే హర్యానాలోని గుర్గ్రామ్‌లో ఒక తయారీ యూనిట్‌తో పాటు హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఈ సంస్థ నిర్వహిస్తోంది. తాజాగా శ్రీసిటీలో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్, దేశంలో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు దోహదపడనుంది. వ్యూహాత్మకంగా శ్రీసిటీని ఎంచుకోవడం ద్వారా దక్షిణాది రాష్ట్రాల మార్కెట్‌తో పాటు ఎగుమతులకు కూడా అనుకూలంగా ఉంటుందని కంపెనీ భావిస్తోంది. ఈ భారీ పరిశ్రమ రాకతో తిరుపతి జిల్లా పారిశ్రామిక ముఖచిత్రం మరింత మారనుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## రేవంత్ ఇచ్చిన హామీలకు.. ఇప్పుడు చేస్తున్న పనులకు పొంతన లేదు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం ఆయన చేస్తున్న పనులకు ఏమాత్రం పొంతన లేదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. గజ్వేల్‌లో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రయోజనాలు కల్పించడంలో, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. చివరికి న్యాయస్థానాలు జోక్యం చేసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్థాయికి పరిస్థితి దిగజారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు అందక వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అధికారంలోకి వచ్చిన రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీత్కరించుకునే స్థితికి చేరుకుందని ధ్వజమెత్తారు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ అహంకారానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని, తమిళనాడులో స్టాలిన్ వంటి బలమైన నేతను ఒక సామాన్యుడు గెలిచాడంటే అక్కడి ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని విశ్లేషించారు. కుటుంబ రాజకీయాలు చేస్తూ, రాష్ట్రాన్ని తమ జాగీరుగా భావించే వారికి తమిళనాడు ఫలితాలు ఒక హెచ్చరిక అని పేర్కొన్నారు. అవినీతి సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలనుకునే వారికి ఈ ఫలితాలు కనువిప్పు కావాలని... తెలంగాణ బాగుపడాలంటే బీజేపీ అధికారంలోకి రావడమే ఏకైక మార్గమని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

## రైతును రాజు చేసేంత వరకు విశ్రమించం ... పొంగులేటి



హైదరాబాద్: తమది రైతు పక్షపాత ప్రభుత్వం అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. హనుమకొండలో జరిగిన 'మెగా రైతు మేళా'లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి గత ప్రభుత్వం పదేళ్ల సమయం తీసుకుందని... కానీ తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నుంచి బయటపడేస్తూనే, రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. గత హయాంలో 'వరి వేస్తే ఉరి' అన్న పరిస్థితులు ఉండేవని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు భరోసా కల్పిస్తూ సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వంగా నిలిచిందని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎకరానికి రూ. 12 వేల ఆర్థిక సాయంతో పాటు అత్యాధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 1,200 కోట్లు విడుదల చేసిందని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో రైతును రాజు చేసే వరకు తమ ప్రభుత్వం విశ్రమించబోదని, ప్రతి రైతుకు మద్దతు ధరతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# వైఎస్సార్సీపీ కీలక నేతలతో సజ్జల రామకృష్ణారెడ్డి జూమ్ కాన్ఫరెన్స్

మీరు పెంచుకోవాలి. ఎస్ఐఆర్ పేరుతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఒక్కో రాష్ట్రంలో 90 లక్షలకు పైగా (బెంగాల్, తమిళనాడు)లో తొలగించడం జరిగింది. మనం వైఎస్సార్సీపీ ఓటర్లు, సానుభూతిపరుల ఓట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి, ఒకసారి ఓటు తొలగిస్తే తిరిగి చేర్చడం ఇబ్బందికరం. వైఎస్సార్సీపీ ఓటర్లపై చంద్రబాబు, ఆయన టీమ్ ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. బీఎల్ఓలపై తీవ్ర ఒత్తిడి ఉంటుంది. కావున మన తరుపున ఉండే బీఎల్ఏలు కూడా సమర్ధులై, బీఎల్వోతో సమన్వయం చేసుకోవాలి. మనం ఎస్ఐఆర్‌ను అవకాశంగా తీసుకుని మన ఓటర్లను కాపాడుకోవాలి. బీఎల్ఓలు ఇప్పటికే మ్యాపింగ్ చేశారు, కావున మనం ఏర్పాటుచేసుకున్న బీఎల్ఏలు కూడా అందుకు సన్నద్ధంగా ఉండాలి. ఎస్ఐఆర్ మొదలయ్యేలోగా మనం అందుకు అవసరమైన విధంగా సిద్దంగా ఉండాలి. బీఎల్ఏలు సాంకేతికపరంగా ఎక్స్‌పర్ట్ అయి ఉండి అందరితో సమన్వయం చేసుకోవాలి, పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ సిద్దంగా ఉంటుంది. బీఎల్ఏలకు అవసరమైన ఓరియెంటేషన్ కూడా ఇద్దాం. మనం నిరంతరం దీనిపై దృష్టిపెడితే సార్వత్రిక ఎన్నికలను సులువుగా గెలవచ్చు. అంతేకాక స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా మనం విజయం సాధించవచ్చు. ఎస్ఐఆర్ పై చర్చ అనంతరం రాష్ట్రంలో రైతులకు సంబంధించి ఈ వారంలో, వచ్చేవారం ఆసుపత్రుల సందర్శన, ఆరోగ్యశ్రీ నిర్వీర్యం వంటి కార్యక్రమాలను మనం షెడ్యూల్ చేసుకున్నాం. అందరితో సమన్వయం చేసుకుని ముందుకెళ్ళాలి. కమిటీల వెరిఫికేషన్ ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఆలస్యంగా నడుస్తోంది, మీరు మరింత వేగవంతం చేయాలి. అందుకు అవసరమైన సపోర్టింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసుకోవాలి. మనకు సంబంధించి ప్రతి కార్యక్రమం కూడా మీడియాలో, సోషల్ మీడియాలో హైలెట్ చేసుకోవాలి. మన ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మంచి, కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజల్లో ఎండగట్టాలి. చంద్రబాబు ప్రభుత్వ దోపిడీ, ఉన్మాదం, అవినీతి, రెడ్ బుక్ పాలనపై కూడా నియోజకవర్గాల్లో మీరు కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలి. ఈ విషయంలో జిల్లా అధ్యక్షులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఈ సమావేశంలో మాట్లాడిన కన్నబాబు, లేళ్ళ అప్పిరెడ్డి, వరికూటి అశోక్ బాబు, అబ్బయ్య చౌదరి, కొరుముట్ల శ్రీనివాసులు, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, మల్లాది విష్ణు ఎస్ఐఆర్‌పై తమకు ఉన్న అవగాహన, అనుమానాలపై చర్చించి పార్టీ క్యాడర్ అంతా అప్రమత్తంగా ఉండాలని, ఎస్ఐఆర్ పూర్తయ్యేవరకు ఏ మాత్రం అజాగ్రత్త లేకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.జస్టిస్ లోకూర్ నివేదికను సీబీఐకి అప్పగించాలని నిర్ణయించింది. మరోవైపు రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచాలని కూడా కేబినెట్ తీర్మానించింది. సీఎం ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా 9 నెలల క్రితం సీబీఐ విచారణను కోరిన రాష్ట్ర ప్రభుత్వం..తాజాగా విద్యుత్ రంగ నిర్ణయాలపై సైతం సీబీఐతో విచారణ జరిపించాలని నిర్ణయించడం గమనార్హం. మంత్రివర్గ భేటీ అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో కలిసి విలేకరులకు వివరాలను వెల్లడించారు. 'తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఏర్పడిన విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ నుంచి 1000 మెగావాట్ల విద్యుత్ కొనుగోళ్లకు దీర్ఘకాలిక ఒప్పందం చేసుకుంది. అలాగే 4000 మెగావాట్ల యాదాద్రి, 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక..ఈ వ్యవహారాల్లో తీవ్ర అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ కోసం 2024 మార్చి 14న కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ చట్టం కింద జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలతో అదే ఏడాది జూలైలో ఆయన విచారణ నుంచి వైదొలిగారు. ఆయన స్థానంలో జస్టిస్ లోకూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించగా, అదే ఏడాది అక్టోబర్‌లో ప్రభుత్వానికి 114 పేజీల నివేదికను సమర్పించారు. దీనిపై అడ్వకేట్ జనరల్ సూచనలు, సలహాలు తీసుకున్న ప్రభుత్వం.. తాజాగా మంత్రివర్గ సమావేశంలో చర్చించింది. కాగా నిష్పాక్షిక దర్యాప్తు కోసం సీబీఐ విచారణ కోరాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు ఉద్దేశపూరితంగా పక్క రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోళ్లు, విద్యుత్ కేంద్రాల నిర్మాణం పేరుతో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు..' అని మంత్రి పొంగులేటి ఆరోపించారు. 'ఆదాయ వనరుల సమీకరణపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికపై కేబినెట్ విస్తృతంగా చర్చించింది. రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి 4 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణ్యం సిఫారసుల మేరకు శాస్త్రీయ విధానంలో భూముల ధరలు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచాలని నిర్ణయించింది. ఈ నెల 26వ తేదీలోగా ఇందుకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేసి కొత్త ధరలు, చార్జీలను ప్రకటించాలని అధికారులను ఆదేశించింది. వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఇప్పుడు ప్రభుత్వం చెల్లించే పరిహారం రేట్లపై అసంతృప్తి ఉంది. మార్కెట్ ధరలతో పోలిస్తే ప్రభుత్వం నిర్ణయించిన భూముల పరిహారం ధరలు భారీగా వ్యత్యాసమున్నాయి. అందువల్ల శాస్త్రీయ పద్ధతిలో ఈ ధరలను సవరించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ?జిల్లాల్లో ఉండే మార్కెట్ విలువల రివిజన్ కమిటీలు అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకుని విలువలను సవరించనున్నాయి. రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచేలోపు హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హిల్ట్ పీ) కింద దరఖాస్తు చేసుకునే వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. భూముల ధరలు పెరిగేలోపు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా పది శాతం చెల్లించేలా వెసులుబాటు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుంది. వారికి ఇప్పుడున్న భూముల ధరలే వర్తిస్తాయి..' అని మంత్రి చెప్పారు. 'నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పాల సహకార సంస్థ (నార్మాక్)ను నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు అప్పగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఎంఓయూను ఆమోదించింది. -- యాసంగిలో పండిన ధాన్యం, మక్కలను కొనుగోలు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రైతులు ఎవరూ అభద్రతకు లోనుకావద్దని సూచించింది. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతి జిల్లా నుంచి ఇన్‌చార్జి మంత్రి ఆధ్వర్యంలో పంట నష్టం అంచనాలను తెప్పించాలని ఆదేశించింది. 9 జిల్లాల్లో 33/11 కేవీ సబ్‌స్టేషన్ల వద్ద సోలార్ పవర్ జనరేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పైలెట్ పద్ధతిన 18 చోట్ల దాదాపు రూ.66.50 కోట్లతో 19 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. హైదరాబాద్ జల మండలికి ప్రభుత్వ కార్యాలయాలు చెల్లించాల్సి ఉన్న నీటి బకాయిలపై వడ్డీలు, జరిమానాలు రద్దు చేయాలని నిర్ణయించింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ అజీజ్‌నగర్‌లో అధునాత కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు గాను 42 ఎకరాలను అప్పగించాలని తీర్మానించింది. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలు (అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు), పాలిటెక్నిక్‌లు, టీ శాట్‌ను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువచ్చి, ఒకే గొడుగు కింద ఉంచాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

# ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే ముందు మూడు మార్గాలు!

మొదటి పేజి తరువాయి

మెజారిటీ లభించలేదు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెత్రి కళగం (టీవీకే) 108 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌కు 10 సీట్ల దూరంలో నిలిచిపోయింది. దీంతో రాష్ట్రంలో హంగ్ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు టీవీకే మూడు ప్రధాన మార్గాలపై దృష్టి సారించి, రాజకీయ సమీకరణాలపై తీవ్రంగా కసరత్తు చేస్తోంది.

### మొదటి మార్గం: డీఎంకే మిత్రపక్షాలతో పొత్తు

ప్రభుత్వ ఏర్పాటుకు అత్యంత సులువైన మార్గంగా డీఎంకే కూటమిలోని చిన్న పార్టీల మద్దతును కూడగట్టడాన్ని టీవీకే పరిశీలిస్తోంది. ఈ కూటమిలో కాంగ్రెస్‌కు 5, వామపక్షాలకు 4, ఐయూఎంఎల్‌కు 2, వీసీకేకు 2 సీట్లు ఉన్నాయి. ఈ పార్టీల మద్దతు లభిస్తే, టీవీకే సులభంగా మెజారిటీ మార్కును దాటగలదు. ఇప్పటికే కాంగ్రెస్, వామపక్షాలు, పీఎంకే వంటి పార్టీలతో టీవీకే చర్చలు ప్రారంభించినట్లు పార్టీ వర్గాల సమాచారం.

### రెండో మార్గం: మిశ్రమ కూటమి ఏర్పాటు

ఇక, రెండో ప్రత్యామ్నాయంగా డీఎంకే, ఏఐఏడీఎంకే కూటముల్లోని కొన్ని చిన్న పార్టీలను కలుపుకొని మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని టీవీకే భావిస్తోంది. ఈ ప్రణాళిక ప్రకారం టీవీకే (108), కాంగ్రెస్ (5), పీఎంకే (4), ఐయూఎంఎల్ (2), వీసీకే (2) పార్టీలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు. ఈ ఏర్పాటులో స్వల్ప మెజారిటీ ఉన్నప్పటికీ, మద్దతిచ్చే అన్ని పార్టీలకు కేబినెట్‌లో స్థానం కల్పించడం ద్వారా ప్రభుత్వాన్ని స్థిరంగా నడపవచ్చని టీవీకే నాయకత్వం యోచిస్తోంది.

### మూడో మార్గం: ఏఐఏడీఎంకే బాహ్య మద్దతు

రాజకీయంగా అత్యంత కీలకమైన మూడో మార్గం ప్రధాన ప్రత్యర్థి అయిన ఏఐఏడీఎంకే నుంచి బయటి మద్దతు తీసుకోవడం. ఏఐఏడీఎంకేకు 47 మంది సభ్యుల బలం ఉంది. ఆ పార్టీతో విస్తృత కూటమి కాకుండా కేవలం బయటి నుంచి మద్దతు తీసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఈ వ్యూహంలో భాగం. దీనివల్ల సంకీర్ణ ప్రభుత్వంలోని ఇబ్బందులు లేకుండా, అంతర్గత స్థిరత్వంతో పాలన సాగించవచ్చని టీవీకే భావిస్తోంది. అయితే, సైద్ధాంతికంగా భిన్న ధ్రువాలైన ఈ రెండు పార్టీల మధ్య ఈ ఏర్పాటు ఎంతవరకు సాధ్యమవుతుందనేది ఆసక్తికరంగా మారింది. రాబోయే కొద్ది రోజుల్లో తమిళ రాజకీయాలు ఏ దిశగా సాగుతాయో స్పష్టత రానుంది.

## నేను సీఎం పదవికి రాజీనామా చేయను... మేం ఓడిపోలేదు....

మొదటి పేజి తరువాయి

తాను సీఎం పదవికి రాజీనామా చేయబోనని, తాము ఓడిపోలేదని అన్నారు. ఎన్నికల్లో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, ఇది "ప్రజాస్వామ్య హత్య" అని ఆమె తీవ్రంగా వ్యాఖ్యానించారు. తాము ఈ ఫలితాలను చట్టబద్ధమైన ఓటమిగా అంగీకరించబోమని స్పష్టం చేశారు. కోల్‌కతాలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో బీజేపీ దాదాపు 100 స్థానాలను అక్రమంగా దొంగిలించిందని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్, కేంద్ర బలగాలు పక్షపాతంగా వ్యవహరించాయని, దాదాపు 90 లక్షల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి కుట్రపూరితంగా తొలగించారని విమర్శించారు. తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లోనూ ఓటమి పాలైనప్పటికీ, తాను రాజీనామా చేయబోనని మమత స్పష్టం చేశారు. తన రాజకీయ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై నిజ నిర్ధారణకు 15 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రానికి వెళ్తున్న సమయంలో తన కారును అడ్డుకుని, తనపై భౌతిక దాడికి యత్నించారని ఆమె ఆరోపించారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు గూండాల్లా వ్యవహరించాయని మండిపడ్డారు. ఈ క్లిష్ట సమయంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్ వంటి 'ఇండియా' కూటమి నేతలు తనకు ఫోన్ చేసి మద్దతు తెలిపారని మమత వెల్లడించారు. మొత్తం 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 సీట్లు గెలుచుకుని అధికారాన్ని కైవసం చేసుకోగా, టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాల రోజును బెంగాల్ రాజకీయ చరిత్రలో ఒక 'చీకటి రోజు'గా ఆమె అభివర్ణించారు.

# పర్యాటకంతో ఆదాయం

త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభించనున్నామన్నారు. రాయలసీమలో సాగు, తాగునీటి కల్పనకు కృషి చేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని గొల్లపల్లి రిజర్వాయర్ లో ఏర్పాటు చేయనున్నామన్నారు. రూ.450 కోట్లపై నిధులతో వీరన్నకొండపై ఇస్కాన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటక పటంలో పెనుకొండను నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పెనుకొండ పట్టణంలోని తిమ్మరుసు సమాధి వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టోల్ గేట్ ను మంత్రి సవిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు .ముఖ్యంగా రాయలసీమను టూరిజం హబ్ గా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సైతం అమలు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పెనుకొండ పట్టణాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. దీనిలో భాగంగా పలు ప్రాజెక్టులను చేపట్టామన్నారు. వీరన్నకొండపై రూ.450 కోట్లతో ఇస్కాన్ ఆధ్యాత్మిక కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. కొండ కింద 60 ఎకరాల్లో ఇస్కాన్ ఆధ్వర్యంలో బేస్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ క్యాంపులో విద్యార్థులకు మానసిక వికాసం పెంపొందించేలా కార్యక్రమాలు చేపడతారన్నారు. మానసిక ప్రశాంతత కోసం ప్రవచనాలు, కృష్ణతత్వ బోధనలు చేస్తారని మంత్రి సవిత తెలిపారు. నగర వన్ యోజన ప్రాయోజిత పథకం కింద పెనుకొండ పట్టణంలో రెండు ఎకో పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

## ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు

సమావేశమవుతున్నారు. క్రమం తప్పకుండా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురు, శుక్రవారాల్లో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశం జరగనుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాల్లో జిల్లా కలెక్టర్లతోపాటు... వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఇటీవల కాలంలో ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించిన క్రమంలో జరుగుతున్న ఈ 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రాధాన్యత సంతరించుకుంది. పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను మరింత మెరుగుపరిచేలా దిశానిర్దేశం చేయడం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిని సమీక్షించడమే లక్ష్యంగా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్సును సీఎం చంద్రబాబు నిర్వహించనున్నారు. ఈ రెండు రోజుల సమావేశాల్లో భాగంగా తొలి రోజున స్వర్ణాంధ్ర పది సూత్రాలు, జిల్లాల వారీగా జీఎస్‌డీపీ గ్రోత్, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఫిర్యాదుల పరిష్కారం, పెట్టుబడులు పెట్టిన కంపెనీల గ్రౌండింగ్, ఫైళ్ల క్లియరెన్స్, ఆర్టీజీఎస్ వంటి అంశాలపై సమీక్షించనున్నారు. ఇక పలువురు కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో వివిధ అంశాల్లో అవలంభిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను... కలెక్టర్ల సదస్సులో ప్రజెంట్ చేస్తున్నారు. ఇలా ప్రజెంట్ చేసిన వాటిల్లో బాగున్నవి... రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సీఎం ఆదేశిస్తున్నారు. ఈ క్రమంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశంలో నాలుగు జిల్లాలకు చెందిన కలెక్టర్లు... తాము ఆచరించిన బెస్ట్ ప్రాక్టీసెస్ ను తొలి రోజు ప్రజెంట్ చేయనున్నారు. అలాగే 5, 6 జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రజెంట్ చేసిన బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు ఏ మేరకు వచ్చిందనే అంశం పైనా సీఎం సమీక్షించనున్నారు. ఇక రెండో రోజు సమీక్షా సమావేశంలో సంజీవని, సమ్మర్ యాక్షన్ ప్లాన్, సూపర్ సిక్స్, సంక్షేమం, రెవెన్యూ, ఆదాయార్జనశాఖలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి సమీక్ష చేస్తారు. రెండవ రోజు భోజన విరామం అనంతరం జిల్లా ఎస్పీలు సమావేశంలో పాల్గొంటారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 06.30 గంటల వరకూ రెండు రోజుల పాటు కలెక్టర్ల సమావేశం

## శస్త్రచికిత్స తర్వాత తొలిసారి బయటకొచ్చిన పవన్ కల్యాణ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శస్త్రచికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్నాక తొలిసారిగా మంగళవారం బయటకు వచ్చారు. ఇటీవల దివంగతులైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఆయన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని నాదెండ్ల నివాసానికి వెళ్లిన పవన్, భాస్కరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. గత నెల 22న నాదెండ్ల భాస్కరరావు కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో పవన్ కల్యాణ్ సైనస్ సమస్యకు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో ఆయన అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారు. అయితే, వార్త తెలిసిన వెంటనే భాస్కరరావు కుమారుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్‌లో పరామర్శించారు. తాజాగా ఆరోగ్యం కుదుటపడటంతో వైద్యుల సూచన మేరకు మంగళవారం ఆయన నేరుగా సహచర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. చాలా రోజుల తర్వాత పవన్ కల్యాణ్ మళ్లీ సాధారణ స్థితిలో కనిపించడంతో జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టీవీకే అద్భుత విజయానికి.. అధికార డీఎంకే పరాజయానికి కారణాలివే!

తమిళనాడు: తమిళనాడు రాజకీయ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు యావత్ దేశాన్ని నివ్వెరపరిచాయి. దశాబ్దాలుగా ద్రవిడ పార్టీల ఆధిపత్యంలో ఉన్న రాష్ట్ర రాజకీయాలను సినీ నటుడు సి. జోసెఫ్ విజయ్ సమూలంగా మార్చివేశారు. ఆయన నేతృత్వంలోని 'తమిళగ వెత్రి కళగం' (టీవీకే) పార్టీ, అధికారంలో ఉన్న ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే)ను ఓడించి చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. మొదటిసారి ఎన్నికల బరిలో దిగి 100కు పైగా స్థానాలు గెలుచుకుని టీవీకే సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ ఎన్నికల్లో అతిపెద్ద సంచలనం ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఓటమి. తన కంచుకోటగా భావించే కొళత్తూరు నియోజకవర్గంలో టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో ఆయన 8,795 ఓట్ల తేడాతో ఓడిపోవడం డీఎంకే శ్రేణులకు కోలుకోలేని షాక్ ఇచ్చింది. ఈ ఫలితంతో తమిళనాడులో డీఎంకే, అన్నాడీఎంకేల మధ్య సాగుతున్న ద్విముఖ పోరుకు తెరపడి, ఒక కొత్త రాజకీయ శక్తి ఆవిర్భవించినట్టయింది.

### టీవీకే అద్భుత విజయానికి, డీఎంకే పరాజయానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి.

1. విజయ్ ఎఫెక్ట్: ఈ ఎన్నికల ఫలితాలను నిర్దేశించిన ప్రధాన శక్తి నటుడు విజయ్. 'దళపతి'గా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఆయన, రాజకీయాల్లోకి రావడంతో యువత, తొలిసారి ఓటు వేస్తున్నవారు భారీగా ఆయన వైపు మొగ్గు చూపారు. సంప్రదాయ రాజకీయ నాయకులకు భిన్నంగా, అవినీతి మరకలేని తాజా ప్రత్యామ్నాయంగా విజయ్ ప్రజలకు కనిపించారు. ఆయన స్టార్ పవర్, అభిమాన గణం ఓట్లుగా మారి టీవీకే విజయానికి పునాది వేసింది. 2. ప్రభుత్వ వ్యతిరేకత: డీఎంకే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ, తీవ్రమైన ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొంది. రాష్ట్రంలో శాంతిభద్రతల లోపం, ముఖ్యంగా మహిళలపై పెరుగుతున్న నేరాలు, పాలనపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి వంటి అంశాలు డీఎంకేకు ప్రతికూలంగా మారాయి. ఈ వ్యతిరేకతను డీఎంకే నాయకత్వం తక్కువగా అంచనా వేయడం కూడా ఓటమికి ఒక కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. 3. వ్యూహాత్మక ప్రచారం: టీవీకే తన ప్రచారంలో అవినీతి నిర్మూలన, సుపరిపాలన, అభివృద్ధి వంటి స్పష్టమైన అంశాలపై దృష్టి సారించింది. సంక్లిష్టమైన సైద్ధాంతిక చర్చలకు బదులుగా, ప్రజల రోజువారీ సమస్యలను ప్రస్తావిస్తూ విజయ్ సాగించిన ప్రచారం యువతను బాగా ఆకట్టుకుంది. ఇది ఆయన పార్టీకి సంప్రదాయ ఓటు బ్యాంకులకు అతీతంగా మద్దతును కూడగట్టింది. 4. డీఎంకే వ్యూహాత్మక తప్పిదాలు: విజయ్‌ను ఒక బలమైన రాజకీయ ప్రత్యర్థిగా గుర్తించడంలో స్టాలిన్ ఆలస్యం చేశారని, ప్రచార వ్యూహాల్లో అలసత్వం ప్రదర్శించారని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు, తన కుమారుడు ఉదయనిధి స్టాలిన్‌కు ప్రాధాన్యత ఇవ్వడంపై వచ్చిన 'కుటుంబ రాజకీయాల' విమర్శలు కూడా పార్టీకి నష్టం చేశాయి. స్థానిక సమస్యల కంటే సమాఖ్యవాదం, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు వంటి అంశాలపై డీఎంకే ఎక్కువగా దృష్టి పెట్టడం కూడా ప్రతికూల ప్రభావం చూపింది. మొత్తం మీద నటుడు విజయ్ అసాధారణ ప్రజాదరణ, డీఎంకే ప్రభుత్వంపై వ్యతిరేకత, వ్యూహాత్మక తప్పిదాలు కలగలిసి తమిళనాడులో ఒక చారిత్రక రాజకీయ మార్పుకు కారణమయ్యాయి. ఈ విజయంతో తమిళ రాజకీయాల్లో ఒక కొత్త శకం ప్రారంభమైందని చెప్పవచ్చు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లు కొరకు దరఖాస్తు చేసుకోండి

మండల వ్యవసాయ అధికారి ఏ . రాజేష్



**ప్యాపిలి మే 06 (సీమ కిరణం న్యూస్) :** వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని బుధవారం మండల వ్యవసాయ అధికారి ఏ . రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 5వ తేదీ నుండి 19వ తేదీ వరకు రైతులు (ంవవఎ.ఖజూ.స్రశీజ.ఱఅ/ఖీవీ ) అను వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, బేలర్లు, తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ దుక్కు, దమ్ము సెట్లు, రోటోవేటర్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లరు తదితర వ్యవసాయ పనిముట్లు రాయితీతో రైతులకు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. చిన్న సన్నకారు రైతులు, మహిళా రైతులు, ఎస్సీ ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీతో మరియు ఇతర రైతులకు40 శాతం సబ్సిడీతో ఎస్ఎంఏఎం పథకం కింద వ్యవసాయ యాంత్రీ కరణ అందించనున్నట్లు చెప్పారు. వ్యవసాయ భూమి కలిగి లేదా ఆర్వోఆర్ భూమి కలిగిన రైతులు మాత్రమే అర్హులు, 2024-25 సంవత్సరానికి సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను పొందిన రైతు కుటుంబాలు అనర్హులు, దరఖాస్తు చేసుకున్న రైతులను లాటరీ పద్ధతి ద్వారా జాయింట్ కలెక్టర్ సమక్షంలో ఎంపిక చేస్తారు. ఆసక్తిగల రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు. మరింత సమాచారం కొరకు స్థానిక రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించవలసిందిగా మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు

ఎస్సై అనిల్ కుమార్



**ప్యాపిలి మే 06 సీమ కిరణం న్యూస్) :** ఆటోవారు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై అనిల్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం జలదుర్గం పి ఎస్ పరిధిలోని చిగురు మాన్ సర్కిల్ నందు ఎస్సై అనిల్ కుమార్ వారి సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించారు . తదితర మార్గాల్లో తిరిగే ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు యూనిఫాం, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండడంతోపాటు వాహన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రయాణికులు ఆటోలో డ్రైవర్ పక్కన, చెక్కలపై, వెనుక వైపు ప్రయాణికులను కూర్చోబెట్టరాదన్నారు.ఆటోలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిబంధనలు పాటించని డ్రైవర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఆల్ హెల్త్ ఇండికేటర్స్ పైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి రివ్యూ



**కర్నూలు (ప్రతినిధి మే 6 సీమ కిరణం న్యూస్) :** బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. వై. కామేశ్వర ప్రసాద్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ఆల్ హెల్త్ ఇండికేటర్స్ పైన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి రివ్యూ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఎల్ .టి. ఓ డా. ఎల్. భాస్కర్, డిస్టిక్ మలేరియా ఆఫీసర్(డిఎంఓ) టి.వెంకటేష్ , డి.పి.ఓ డా. శైలేష్ కుమార్ , ఎన్టీఆర్ ఆరోగ్య సమన్వయకర్త (ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ కో - ఆర్డినేటర్ ) డా. భాస్కర్ రెడ్డి , డిప్యూటీ డి.ఎం. అండ్. హెచ్. ఓ.(డిప్యూటీ . డిఎంహెచ్ఓ ఆదోని ) డా. సత్యవతి, డిస్టిక్ కో ఆర్డినేటర్ ఒ బ్లైండ్ నెస్ కంట్రోల్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. హిమబిందు , న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డా. మల్లేశ్వర్ రెడ్డి, డిస్టిక్ సర్వేలెన్స్ ఆఫీసర్(డిఎస్ఓ) డా. విశ్వేశ్వర్ రెడ్డి, (పిఓ ఎన్ సిడి ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డా.మహేశ్వర్ ప్రసాద్ , డిస్టిక్ స్టాటస్టికల్ ఆఫీసర్(ఎస్ ఓ) హేమ సుందర్ , డెమో ప్రకాష్ రాజు, డిప్యూటీ డెమో షఫీ వున్నిసా , సిహెచ్ఓ అన్నపూర్ణమ్మ, డిపిఓ విజయరాజు, పాల్గొన్నారు.

## బడి పిలుస్తుంది కార్యక్రమంతో పిల్లల చేరికలకు ఊతం




**కర్నూలు (ప్రతినిధి మే 6 సీమ కిరణం న్యూస్) :** కర్నూలు సి . క్యాంప్ పరిధిలోని ప్రైమరీ పాఠశాల పరిధిలో గల శ్రీరామ్ నగర్ మరియు రైతు బజార్ ప్రాంతాల్లో బడి పిలుస్తుంది కార్యక్రమం భాగంగా బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, అర్హత కలిగిన చిన్నారులను ఒకటవ తరగతిలో చేర్పించడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. సుధాకర్ మాట్లాడుతూ, బడి ఈడు పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలో చేరాలని, ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన ప్రతి బాలబాలిక ప్రభుత్వ పాఠశాలలో చేరాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా మాట్లాడి, పిల్లల చేరికలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చౌడయ్య , రెహమాన్, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ రఫీ , ఐసిడిఎస్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలు పెంచుకుంటే అవకాశాలు అందివస్తాయి

సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్.




కర్నూలు ప్రతినిధి మే 06 యువతరం న్యూస్ : జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు వారి ఆధ్వర్యంలో సర్వోదయ ఐటిఐ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం - ఉపాధి అవకాశాలు అనే అంశం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో సెట్కూర్ సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... ప్రపంచం వేగంగా మారుతోందని, ఈ మారుతున్న కాలంలో కేవలం డిగ్రీలు కలిగి ఉండటం మాత్రమే సరిపోదని నిజమైన విజయం సాధించాలంటే నైపుణ్యాలు ఉండాలన్నారు. నైపుణ్యాలు అంటే కేవలం ఉద్యోగానికి సంబంధించిన సామర్థ్యం మాత్రమే కాదని అవి మన ఆలోచనలను, మన ప్రవర్తనను, మన పనితీరును, మన భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి అన్నారు. యువతకు అపారమైన శక్తి ఉంది. ఆ శక్తిని సరైన దిశలో వినియోగించగలిగితే, ఏ అడ్డంకీ పెద్దది కాదు. ఒక యువకుడు లేదా యువతి నిరంతరం నేర్చుకునే మనస్తత్వాన్ని పెంచుకుంటే, వారు జీవితంలో ఏ రంగంలోనైనా విజయం సాధించగలరని తీయియచేశారు. కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, బృందంగా పనిచేయగలగడం వంటి నైపుణ్యాలు ఈరోజు అత్యంత అవసరం అని వివరించారు. ఈ రోజుల్లో కంపెనీలు, సంస్థలు, ప్రభుత్వ రంగాలు కూడా "ఏం చదివారు?" అన్నదానితో పాటు "ఏం చేయగలరు?" అన్నదానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు. నైపుణ్యాలే మన ఆయుధం, ఆత్మవిశ్వాసమే మన బలం, కృషే మన విజయానికి మార్గం అని వివరించారు. సైకాలజిస్ట్ జ్యోతిర్మయి మాట్లాడుతూ యువత ముందుగా తమలోని బలహీనతలను గుర్తించి, వాటిని బలాలుగా మార్చుకోవాలన్నారు. మొబైల్ ఫోన్ను వినోదం కోసం మాత్రమే కాకుండా, నేర్చుకోవడానికి, కొత్త స్కిల్స్ సంపాదించడానికి, ఆన్లైన్ కోర్సులు చేయడానికి ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవరత్నం, సెట్కూరు సిబ్బంది నిదీశ్, మౌలాలి మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి

సర్వేకు ముందు రైతులకు ముందస్తు నోటీసులు అందజేయాలి.

నిర్దేశించిన సమయంలోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి.

(ఇంచార్జి) జిల్లా కలెక్టర్ నూరుల్ ఖమర్.



**కర్నూలు (ప్రతినిధి మే 06 సీమ కిరణం న్యూస్) :** జిల్లాలో 5వ దశలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, సర్వే నిర్వహణకు ముందు రైతులకు ముందస్తు నోటీసులు అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. బుదవారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో 5వ దశలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సందర్శించి భూమి సరిహద్దుల నిర్ధారణ, భూ సంబంధిత రికార్డుల పరిశీలన, రోవర్ యంత్రం పని తీరు తదితర అంశాలను ఇంచార్జి కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రీ-సర్వే బృందాలు నిర్వహిస్తున్న కొలతల విధానం, సాంకేతిక పరికరాల వినియోగం, భూ వివరాల నమోదు ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతుల భూముల హద్దులు ఖచ్చితంగా నమోదు కావాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్...రీ-సర్వే ప్రక్రియకు సంబంధించిన నోటీసులు మీకు అందాయా?, భూ సర్వే తేదీలు మరియు వివరాలు ముందుగానే తెలియజేస్తున్నారా?, అధికారులు మీ సందేహాలకు సమాధానాలు ఇస్తున్నారా? వంటి అంశాలపై ఆరా తీశారు. రైతులకు పూర్తి సమాచారం అందేలా చూడాలని, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియ వల్ల భూ వివాదాలు తగ్గి రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. భూముల సరిహద్దులు శాస్త్రీయ పద్ధతిలో నమోదు కావడం ద్వారా భవిష్యత్తులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నవీకరిస్తోందని తెలిపారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామ పరిధిలో మొత్తం 7,157 ఎకరాల భూమి ఉండగా, సుమారు 2,300 మంది రైతులు ఉన్నారని అధికారులు ఇంచార్జి కలెక్టర్కు వివరించారు. గ్రామంలో రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. రీ-సర్వే ప్రక్రియకు సంబంధించిన రైతుల ఈ-కేవైసీ నమోదు కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించి, ప్రతి అర్హత రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, సర్వే సిబ్బంది, గ్రామస్థులు, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 'కార్యకర్తల సంక్షేమంలో టిడిపి ముందంజ కుటుంబానికి ఆర్థిక భరోసా"



**యాడికి మే 06సీమ కిరణం న్యూస్) :** కార్యకర్తల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు రంగయ్య అన్నారు.యాడికి మండలం గుడిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఎం.అంకాలు ప్రమాదవశాత్తు మరణించగా ప్రమాద బీమా కింద రూ. 5 లక్షల సాయం భార్య లక్ష్మీదేవి ఖాతాలో జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం కుటుంబ సభ్యులను వేలూరు రంగయ్య, మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, మాజీ కన్వీనర్ రుద్రమనాయుడులు కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం గురించి మొదట ఆలోచించి అమలు చేసిన పార్టీ దేశంలో ఒక్క టిడిపి మాత్రమే. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల ప్రమాద బీమా అందించడం దేశంలో మొదటిసారిగా ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్థిక సమస్యలతో కార్యకర్తల పిల్లల చదువులు ఆగిపోతే వారిని చదివిస్తోందని, కార్యకర్తలకు వారి పిల్లలకు విద్య, స్వయం ఉపాధి కల్పించటం, కెరీర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ అందించటం,వృతిపరమైన ఉద్యోగావకాశాలు కల్పించటం జరుగుతొందన్నారు. పార్టీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న కార్యకర్తలందరికీ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని తెలిపారు. తరువాత తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నుంచి వచ్చిన భీమా చెల్లింపు సమాచార లేఖను లక్ష్మీదేవికి అందజేశారు. ఈ సందర్భంగా తమ కుటుంబాన్ని అదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాలంజనేయులు, రూపునేని శేఖర్, బొట్టు శేఖర్, సుభాన్, చంద్ర శేఖర్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పామిడిలో ఘనంగా ఉచిత ఖత్నా కార్యక్రమం: 72 మందికి నిత్యవసరాల పంపిణీ



**పామిడి, మే 6 సీమ కిరణం న్యూస్) :** పట్టణంలోని ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో బుధవారం సేవా దృక్పథంతో నిర్వహించిన ఉచిత ఖత్నా కార్యక్రమం విజయవంతమైంది. స్థానిక షాదీఖానాలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 72 మంది చిన్నారులకు ఉచితంగా ఖత్నా నిర్వహించారు.కేవలం శస్త్రచికిత్సకే పరిమితం కాకుండా, లబ్ధిదారులకు అండగా నిలిచేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఖత్నా చేయించుకున్న చిన్నారులకు మరియు వారి కుటుంబాలకు ఉచితంగా అందజేశారు: నిత్యవసర సరుకులు: గోధుమపిండి, బెల్లం, కొబ్బరి. నూతన వస్త్రాల పంపిణీ. అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ముస్లిం మైనారిటీ సోదరుల ఐక్యతతో, పేదవారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో నజీర. ఇంతియాజ .కలందర్ . జమీర్ . ఖాజా .షేక్షా. సల్మాన్. హుసేన్. జిలాన్ . శైలు . మన్సూర్ తదితరులు పాల్గొన్నారు

## ఆటో కారు ఢీ



ఒకరు మృతి

మరొకరి పరిస్థితి విషమం

**పామిడి, మే 6 సీమ కిరణం న్యూస్) :** పట్టణంలోని 44వ జాతీయ రహదారి పెన్నానది వంతెనపై ముం దు వెళ్తున్న ఆటోను వెనుక నుంచి కారు ఢీ కొనడంతో మురళి (50) మృతి చెందగా పుష్పరాజ్ తీవ్రంగా గాయాలపాలైనట్లు పోలీసులు పేర్కొన్నారు. పోలీసుల వివరాల మేరకు... పట్టణంలోని బ్రాహ్మణవీధికి చెందిన మురళి, గార్లదిన్నె మండలం అగ్రహారంకు చెందిన పుష్పరాజ్ ఇద్దరూ ఆటోలో పామిడి నుంచి కల్లూరుకు బయ లుదేరారు. గుత్తి వైపు నుంచి అనంతపురం వైపునకు వెళ్తున్న కారు ఆటోను వెనుక నుంచి ఢీ కొట్టడంతో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న మురళి, పుష్పరాజ్ తీవ్రగాయాలపాలయ్యారు. గమనించిన స్థానికులు క్షతగా త్రులను హుటాహుటిన పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొం దుతూ మురళి మృతి చెందగా, మెరుగైన చికిత్స నిమిత్తం పుష్పరాజ్ను అనంత పురం ఆసుపత్రికి తరలించారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు నిర్మల, లావణ్య ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రిలోనే ఉంచారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి నుంచి ప్రతిష్ఠ మహోత్సవాలు





**పామిడి, మే 6 సీమ కిరణం న్యూస్) :** మండలంలోని కాళాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన విశ్వేశ్వర స్వామి దేవాలయంలో గురువారం నుంచి శనివారం వరకూ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా గురువారం గణపతి పూజ, పుణ్యాహ వాచనం, మంటపారాధన, ఆవాహిత దేవతా రాధన, పంచగవ్య ప్రాసన, జలాధివాసం, అంకురారోపణ, దీక్ష హోమములు, శుక్ర వారం వివిధ హోమాలు, సూత్ర వేషము, పతాక ప్రతిష్ఠా, ధాన్యాధివాసము, స్వామివారి గ్రామోత్సవము, పుష్పాధివాసము, శయ్యాధివాసం, చెక్కభజన, శని వారం విశ్వేశ్వర స్వామి యంత్ర, విగ్రహ మూర్తి ప్రతిష్ఠ, నవగ్రహములు, ధ్వజస్థం భ ప్రతిష్ఠ, కళన్యాసములు, నేత్రోన్మీలనము, పూర్ణాహుతి, స్వామి వారి అలంకార దర్శనము, మహా మంగళహారతి జరుగునట్లు వారు తెలిపారు. అనంతరం భక్తుల కు తీర్థ ప్రసాదాలు వితరణ జరుగును.

## మల్లేనిపల్లిలో గడ్డివామి దహనం: రూ. 2 లక్షల నష్టం



**పెద్దవడుగూరు మే 06 సీమ కిరణం న్యూస్) :** మండల పరిధిలోని మల్లేనిపల్లి గ్రామంలో బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఘాతుకానికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన నాగార్జున యాదవ్కు చెందిన పశువుల గ్రాసం (పొట్టు వామి)కి దుండగులు నిప్పు పెట్టారు.

**ఘటన వివరాలు:**

పొలంలో నిల్వ ఉంచిన గడ్డివామి ఒక్కసారిగా మంటల్లో చిక్కుకోవడాన్ని గమనించిన స్థానికులు, యజమానికి సమాచారం అందించారు. వెంటనే మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే గడ్డివాము పూర్తిగా కాలి బూడిదైంది. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు రూ. 2 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు నాగార్జున యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఏడాది పొడవునా పశువుల కోసం దాచుకున్న మేత కాలిపోవడంతో బాధితుడు కన్నీరుమున్నీరవుతున్నారు. పాత కక్షల కారణంగానే ఎవరో కావాలని నిప్పు పెట్టి ఉంటారని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితుడు సిద్ధమయ్యారు..

## చలో పరేడ్ గ్రౌండ్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ


భారీ బహిరంగ సభ

10 తారీకు



**ములుగు (ప్రతినిధి 6 మే సీమ కిరణం న్యూస్) :** ఏటూరునగరం మండల కేంద్రంలో బిజెపి నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,సమావేశంలో ఈనెల 10 తారీకున పరేడ్ గ్రౌండ్ సికింద్రాబాద్ కు మన ప్రియతమ నేత భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచ్చేస్తున్నారు, స్టాండ్-అఫ్ ఇండియా కింద తెలంగాణకు 3,500 కోట్లు, 14000 వేలకు పైగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలబ్ధి , ఆవిష్కరణలతో దూసుకెళ్తున్న 9000 వేలకు పైగా అంకురాలు ఆ మహనీయునికి స్వాగతం పలుకుతూ,, ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏటూరునాగారం మండల బిజెపి నాయకులు కోరారు.

## భారీగా పెరగనున్న ఉద్యోగుల జీతాలు కేంద్ర ప్రభుత్వం సూపర్ న్యూస్..



బ్యాంక్ ఉద్యోగులకు శుభవార్త. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగుల జీతాలు భారీగా పెరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ ప్రక్రియను మొదలుపెట్టనుంది. గతంలో తరహాలో ఏళ్ల పాటు కాకుండా 12 నెలల్లో ప్రక్రియ పూర్తి చేసేలా కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులకు భారీ గుడ్ న్యూస్. వీరి జీతాలు భారీగా పెరగనున్నాయి. 13వ ద్విపక్ష ఒప్పందం కోసం చర్చలను తక్షణమే ప్రారంభించాలని ప్రభుత్వ రంగ బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగులు తమ జీతాల కోసం సంవత్సరాల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా రాబోయే 12 నెలల్లో వేతన సవరణ ప్రక్రియ ఖరారు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. మొత్తం వేతన సవరణ ప్రక్రియను ఖరారు చేయాలని సూచించింది. 2017 నవంబర్ 1 నుంచి వేతన సవరణ ప్రక్రియ అమలు చేయాలని ఆర్థిక సేవల విభాగం బ్యాంక్ అధిపతులకు లేఖ రాసింది. ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లతో పాటు గరిష్టంగా 12 నెలల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ స్పష్టం చేసింది. గతంలో వేతన సవరణ ప్రక్రియ అనేది సంవత్సరాలు తరబడి సాగుతూ ఉండేది. అధికారిక నియమనిబంధనలను సవరించడానికి చాలా సమయం పట్టేది. దీంతో ఉద్యోగుల్లో అసంతృప్తి ఉండేది. కానీ ఈ సారి ఆర్థిక శాఖ వ్యూహం మార్చింది. ఒప్పందంతో పాటు సంబంధిత నియమాలన్నీ ఒకేసారి సవరించే ప్రక్రియను చేపట్టనుంది. సకాలంలో ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించింది. దీని ద్వారా ఉద్యోగులు తదుపరి గడువు తేదీ నుంచే సవరించిన వేతనాల ప్రయోజనం పొందగలరని మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ రంగ బ్యాంకులు రికార్డ్ స్థాయి పనితీరును సాధించాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.1.05 లక్షల కోట్లు సాధించగా.. 2024లో రూ.1.41 లక్షల కోట్లు సాధించాయి. ఇక 2025లో రూ.1.78 లక్షల కోట్లకు చేరుకుంటాయని బ్యాంకులు అంచనా వేశాయి. ప్రభుత్వ బ్యాంకులు లాభాల్లో ఉండటంతో ఉద్యోగులకు మెరుగైన జీతాలు ఇవ్వాలని, దీని వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు బ్యాంకింగ్ రంగం అనేది వెన్నెముక అని, ఉద్యోగులకు మెరుగైన జీతభత్యాలు అందించడం వల్ల వారి నైతిక స్థైర్యం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది దేశ ఆర్థిక వృద్ధిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని కేంద్ర ప్రభుత్వం కూడా విశ్వసిస్తోంది.

## బంగారం ధరలపై ఎగిరి గంతేసే వార్త.. రాబోయే వారంలో మరింత తగ్గనున్న ధరలు..?



బంగారం కొనుగోలు చేసేవారికి గుడ్ న్యూస్ అందనుందా..? రాబోయే వారంలో ధరలు తగ్గనున్నాయా..? అంటే అవుననే అంటున్నారు నిపుణులు. ఫెడ్ సమావేశం, ఇరాన్-అమెరికా మధ్య చర్చలపై అనిశ్చిత నెలకొంది. అలాగే డాలర్ క్రమక్రమంగా బలపడుతోంది. దీంతో ధరలు మరింత పడిపోతాయని అంటున్నారు. బంగారం, వెండి ధరలు మరింత చౌకగా మారనున్నాయా..? రాబోయే వారంలో ధరలు మరింత తగ్గనున్నాయా..? అంటే అవుననే వార్తలు నిపుణుల నుంచి వినిపిస్తున్నాయి. గత వారం రోజులుగా పసిడి ధరలు పడిపోతూ వస్తోన్నాయి. దీంతో రాబోయే వారంలో కూడా పతనం కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తారు. రాబోయే వారంలో గోల్డ్,సిల్వర్ ధరలు ఒత్తిడిలో కొనసాగవచ్చని అంటున్నారు. ఇందుకు అనేక కారణాలు కూడా చెబుతున్నారు. ఫెడ్ సమావేశం, యూఎస్-ఇరాన్ మధ్య చర్చలు, డాలర్ బలపడటం వల్ల గోల్డ్ రేట్లలో పతనం చూడవచ్చని అభిప్రాయపడుతున్నారు. అలాగే అంతర్జాతీయంగా ముడి చమురు ధరలపై ఇన్వెస్టర్లు ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలో బంగారం ధరలపై దీని ప్రభావం పడే అవకాశముందని అంటున్నారు.

ఉద్రిక్తతలు పెరిగితే..

ఇక డాలర్ బలంగా ఉండి అంతర్జాతీయంగా ఉద్రిక్తలు తగ్గితే గోల్డ్ రేట్లు భారీగా తగ్గే అవకాశముంది. ఇక వెండి ధరల్లో కూడా అస్థిరత కొనసాగే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. అయితే కేంద్ర బ్యాంకులు మృదువైన సంకేతాలు ఇచ్చినా లేదా భౌగోళిక ఉద్రిక్తతలు పెరిగినా పసిడి ధరలు పుంజుకోవచ్చని అంటున్నారు. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు తగ్గితే బంగారం, వెండి ధరలు భారీగా కుప్పకూలే అవకాశముందనే సంకేతాలు వినిపిస్తున్నాయి. ఉద్రిక్తతలు తగ్గడం వల్ల బంగారంపై డిమాండ్ తగ్గుతుంది. దీని వల్ల ధరలు తగ్గుతాయని అంటున్నారు. అదే ఉద్రిక్తతలు పెరిగే మాత్రం ధరలు పెరిగే అవకాశముంటుందని నిపుణులు అంచనా వేస్తారు. అలాగే ఇరాన్ హోర్ముజ్ జలసంధిపై పరిమితులు విధించింది. అక్కడ ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

కొనసాగుతున్న టెన్షన్

హర్ముజ్ జలసంధి వద్ద టెన్షన్ వాతావరణం ఉండటంతో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటాయి. దీని వల్ల ద్రవ్యోల్బణం పెరిగి మార్కెట్ అస్థిరత పెరిగే అవకాశాలుంటాయని చెప్పవచ్చు. ఇక ఏప్రిల్ 29వ తేదీన ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ సమావేశం జరగనుంది. వడ్డీ రేట్లు, ఆర్థిక సూచిలు, ద్రవ్యోల్బణంపై ఫెడ్ వైఖరిని బట్టి మార్కెట్లు ప్రభావితం అవుతాయి. ఫెడ్ కఠిన వైఖరి ప్రదర్శిస్తే డాలర్ బలపడుతుంది. దీని వల్ల బంగారం, వెండిపై ఒత్తిడి మరింత పెరగవచ్చని నిపుణులు చెబుతున్నారు. కాగా ప్రస్తుతం హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,040 వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,41,200 వద్ద ట్రేడవుతోంది.

## బ్యాంకు అకౌంట్ లేకున్నా గూగుల్ పేతో పైసలు పంపొచ్చు ఎలా అంటే..?




బ్యాంకు ఖాతా ఉంటేనే యూపీఐ పేమెంట్స్ చేయొచ్చు.. ఇది ఇప్పటివరకు మనందరికీ తెలిసిన రూల్.. కానీ ఇప్పుడు సీన్ మారిపోయింది. మీ దగ్గర బ్యాంకు అకౌంట్ లేకపోయినా, మీరు గూగుల్ పే ద్వారా చిటికెలో పేమెంట్స్ చేయొచ్చు. ఇది ఎలా సాధ్యం అనుకుంటున్నారా..? గూగుల్ పే తీసుకొచ్చిన సరికొత్త యాప్షన్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..మన దేశంలో ఎక్కడ చూసిన డిజిటల్ చెల్లింపులే. ఫోన్ పే, గూగుల్ పే వచ్చాక నగదు వాడకమే లేకుండా పోయింది. అయితే ఇప్పటి వరకు ఉన్న ఒకే ఒక్క నిబంధన ఏంటంటే.. యూపీఐ ద్వారా డబ్బులు పంపాలన్నా, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలన్నా ఖచ్చితంగా బ్యాంకు ఖాతా ఉండాలి. కానీ దేశంలోని అత్యధిక శాతం మందికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులకు, విద్యార్థులకు సొంతంగా బ్యాంకు అకౌంట్స్ ఉండవు. ఈ అడ్డంకిని తొలగిస్తూ టెక్ దిగ్గజం గూగుల్ పే ఒక సంచలన ఫీచర్‌ను తీసుకువచ్చింది. అదే పాకెట్ మనీ.

ఏమిటీ పాకెట్ మనీ ఫీచర్..?

ఈ ఫీచర్ ద్వారా ఒక వ్యక్తి తన బ్యాంకు ఖాతాను మరొకరి గూగుల్ పే ఖాతాకు లింక్ చేయవచ్చు. అంటే అకౌంట్ ఉన్న వ్యక్తి తన ఖాతా నుంచి కొంత యాక్సెస్‌ను అకౌంట్ లేని వ్యక్తికి ఇస్తాడు. తద్వారా రెండో వ్యక్తి తన ఫోన్ ద్వారా యూపీఐ చెల్లింపులు చేసినా ఆ సొమ్ము మాత్రం మొదటి వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచే డెబిట్ అవుతుంది. దీనివల్ల ప్రతి ఒక్కరికీ సొంత అకౌంట్ ఉండాలనే నిబంధన లేకుండానే డిజిటల్ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు.

ఈ ఫీచర్‌ను సెటప్ చేయడం ఎలా..?

ఈ ప్రక్రియ చాలా సులభంగా, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది.

అకౌంట్ ఉన్నవారు: మీ గూగుల్ పే యాప్‌లోకి వెళ్లి.. పాకెట్ మనీ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. మీ కాంటాక్ట్ లిస్ట్ నుండి ఎవరినైతే లింక్ చేయాలనుకుంటున్నారో వారి నంబర్‌ను సెలెక్ట్ చేయాలి.

అకౌంట్ లేనివారు: మీరు ఎంపిక చేసిన వ్యక్తి ఫోన్‌లో కూడా గూగుల్ పే యాప్ ఉండాలి. వారికి ఒక ఇన్విటేషన్ లింక్ వెళ్తుంది, దానిని వారు యాక్సెప్ట్ చేయాలి.

రిలేషన్‌షిప్: సెటప్ చేసే సమయంలో సదరు వ్యక్తితో మీకు ఉన్న రిలేషన్ ఏంటో చెప్పాలి.

లిమిట్ సెట్టింగ్: ఒక నెలలో వారు గరిష్టంగా ఎంత ఖర్చు చేయవచ్చో మీరు ముందే నిర్ణయించవచ్చు.

భద్రత నియంత్రణ

డబ్బు మీ అకౌంట్ నుంచి పోతుంది కాబట్టి, గూగుల్ పే ఇందులో పూర్తి కంట్రోల్‌ను మీకు ఇచ్చింది.

మీ అకౌంట్‌ను వాడుతున్న వ్యక్తి ఎక్కడ, ఎంత ఖర్చు చేస్తున్నారో మీ యాప్‌లో రియల్ టైమ్ నోటిఫికేషన్లు వస్తాయి.

## మీరు వాడిన దానికంటే ఎక్కువ కరెంట్ బిల్లు వస్తుందాఒక్క కాల్‌తో సమస్యకు చెక్ పెట్టండిలా..




ఎండలు మండిపోతున్నాయి.. ఇంట్లో ఫ్యాన్లు, ఏసీలు ఫుల్ స్పీడ్‌లో తిరుగుతున్నాయి. అయితే గాలి చల్లగా ఉన్నా.. నెలాఖరున వచ్చే కరెంట్ బిల్లు మాత్రం చెమటలు పట్టిస్తోంది.. మీరు వాడిన దానికంటే ఎక్కువ బిల్లు వస్తోందా మీటర్ రీడింగ్‌లో తప్పులున్నాయని అనుమానంగా ఉందా ఆందోళన వద్దు.. ఒక్క కాల్‌తో మీ సమస్యకు ఎలా చెక్ పెట్టాలో తెలుసుకుందాం. భానుడి భగభగలు మొదలయ్యాయి. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ఇంట్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వాడకం విపరీతంగా పెరిగింది. అయితే వీటి వాడకంతో పాటు నెలాఖరున వచ్చే విద్యుత్ బిల్లు కూడా సామాన్యుల జేబుకు చిల్లు పెడుతోంది. చాలా సందర్భాల్లో మనం వాడిన దానికంటే ఎక్కువ బిల్లు రావడం, రీడింగ్‌లో తప్పులు జరగడం చూస్తుంటాం. ఇలాంటప్పుడు ఆందోళన చెందకుండా, మీ హక్కులను ఎలా ఉపయోగించుకోవాలో, బిల్లును ఎలా తగ్గించుకోవాలో ఇప్పుడు చూద్దాం.

**అధిక బిల్లుకు కారణాలేంటి..?**

కేవలం వాడకం పెరగడమే కాకుండా ఇతర సాంకేతిక కారణాల వల్ల కూడా బిల్లు భారీగా రావచ్చు.

మీటర్ లోపాలు: విద్యుత్ మీటర్ మొరాయించడం లేదా వేగంగా తిరగడం.

రీడింగ్ తప్పులు: సిబ్బంది రీడింగ్ తీసేటప్పుడు అంకెలు తప్పుగా నమోదు చేయడం.

బకాయిలు: గత నెల కట్టిన బిల్లు అప్‌డేట్ కాకపోవడం వల్ల, ఆ మొత్తం ప్రస్తుత బిల్లులో కలిసి రావడం.

పరిష్కారం మీ చేతుల్లోనే: హెల్ప్‌లైన్ నంబర్ 1912

విద్యుత్ బిల్లులో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే మీరు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. కేంద్రం దేశవ్యాప్తంగా 1912 అనే ఒకే హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి 1912కు కాల్ చేసి, మీ కస్టమర్ ఐడి లేదా == నంబర్ చెబితే ప్రతినిధులు ఫిర్యాదు నమోదు చేసుకుంటారు. ఈ నంబర్ రోజులో 24 గంటలూ అందుబాటులో ఉంటుంది.

వాట్సాప్ ద్వారా సులభంగా..

కాల్ చేయడం ఇబ్బందిగా అనిపిస్తే, మీరు వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.

మీ ఫోన్‌లో 8800001915 నంబర్‌ను సేవ్ చేసుకోండి.

అని మెసేజ్ పంపి, అక్కడ వచ్చే ఆప్షన్లలో మీ భాషను ఎంచుకుని ఫిర్యాదు నమోదు చేయండి.

ఫిర్యాదు చేశాక మీకు వచ్చే రిఫరెన్స్ నంబర్ ద్వారా మీ సమస్య ఏ దశలో ఉందో ట్రాక్ చేయవచ్చు. సాధారణంగా 3 నుండి 7 రోజుల్లో అధికారులు మీ ఇంటికి వచ్చి మీటర్ తనిఖీ చేస్తారు.

బిల్లు తగ్గించుకోవడానికి చిట్కాలు

ఫిర్యాదు చేయడంతో పాటు మనం కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బిల్లును నియంత్రించవచ్చు..

బల్బులు: పాత ఫిలమెంట్ బల్బుల స్థానంలో ాజుణ బల్బులను వాడండి. ఇవి 80శాతం వరకు విద్యుత్‌ను ఆదా చేస్తాయి.

స్టార్ రేటింగ్: ఏసీ లేదా ఫ్రిజ్ కొనేటప్పుడు 5-స్టార్ రేటింగ్ ఉన్నవి ఎంచుకోండి.సీ టెంపరేచర్: ఏసీని ఎప్పుడూ 24ీజ నుండి 26ీజ మధ్య ఉంచడం వల్ల కంప్రెసర్ మీద భారం తగ్గి బిల్లు తక్కువగా వస్తుంది.

అనవసర ప్లగ్స్: వాడనప్పుడు మొబైల్ ఛార్జర్లు, టీవీ స్విచ్‌లు ఆపివేయండి. ప్లగ్ పాయింట్లలో ఉండే లీకేజ్ కరెంట్ కూడా బిల్లు పెరగడానికి కారణమవుతుంది.

## ఆక్సిజన్ సిలిండర్ లేకుండా ఈ రైలు ఎక్కలేరయ్యో.. ప్రపంచంలోనే అత్యంత సాహసోపేత ప్రయాణం ఎక్కడో తెలుసా..?



ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు మార్గంలో ప్రయాణించడం అంటే అది కేవలం ఒక ప్రయాణం మాత్రమే కాదు, అదొక గొప్ప సాహసం. సముద్ర మట్టానికి వేల అడుగుల ఎత్తులో, మేఘాల మధ్య సాగే ఈ అద్భుత రైలు ప్రయాణం గురించి వింటే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. టికెట్ ధర సామాన్యులకు అందుబాటులో ఉన్నా, ఈ ప్రయాణానికి గుండె ధైర్యం మాత్రం పుష్కలంగా ఉండాలండోయ్..! ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే లైన్‌గా పేరుగాంచిన క్వింగ్హై-టిబెట్ రైల్వే మార్గం అద్భుతాలకు నిలయం. దాదాపు 1,956 కిలోమీటర్ల పొడవున్న ఈ రైలు మార్గం ప్రయాణికులకు సరికొత్త లోకాన్ని పరిచయం చేస్తుంది. ఈ ప్రయాణంలో రైలు సగటున 4,000 మీటర్ల (సుమారు 13,123 అడుగులు) ఎత్తులో పరుగులు తీస్తుంది. ప్రయాణంలో అత్యున్నత పాయింట్ అయిన 'టాంగులా పాస్' వద్ద రైలు ఏకంగా 5,072 మీటర్ల (16,640 అడుగుల) ఎత్తుకు చేరుకుంటుంది. ఆ సమయంలో మనం భూమిపై ఉన్నామా లేక ఆకాశంలో విహరిస్తున్నామా అన్నంత అనుభూతి కలుగుతుంది.

**ప్రాణవాయువు పడిపోయే ఎత్తులో అత్యాధునిక రక్షణ..**

సాధారణంగా ఇంత ఎత్తులో ఆక్సిజన్ స్థాయిలు భూమిపై కంటే 40 శాతం తక్కువగా ఉంటాయి. శ్వాస తీసుకోవడం చాలా కష్టతరంగా మారుతుంది. అందుకే ఈ రైలును ప్రత్యేకంగా రూపొందించారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రైలులో రెండు రకాల ఆక్సిజన్ వ్యవస్థలు పనిచేస్తాయి. ఈ వ్యవస్థల ద్వారా రైలు లోపల ఆక్సిజన్ పరిమాణాన్ని బయటి వాతావరణం కంటే 23 శాతం అదనంగా పెంచుతారు. అయినప్పటికీ, రైలు గరిష్ట ఎత్తుకు చేరుకున్నప్పుడు ప్రయాణికుల సీట్ల పైన ఉండే ఆక్సిజన్ మాస్క్‌లు వాటంతట అవే కిందకు వస్తాయి. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు రైలులోనే ఆసుపత్రి తరహా ఏర్పాట్లు ఉంటాయి.

**కనువిందు చేసే ప్రకృతి దృశ్యాలు..**

ఆక్సిజన్ సమస్యలు ఉన్నప్పటికీ, కిటికీ గుండా కనిపించే ప్రకృతి దృశ్యాలు ప్రయాణికుల అలసటను మర్చిపోయేలా చేస్తాయి. బీజింగ్, షాంఘై వంటి నగరాల నుంచి ప్రారంభమై టిబెట్ మంచు కొండల గుండా ఈ రైలు సాగుతుంది. నీలిరంగు ఆకాశం కింద తెల్లటి మంచుతో కప్పబడిన పర్వతాలు, పచ్చని లోయలు ప్రయాణికులకు మరపురాని జ్ఞాపకాలను మిగిలిస్తాయి. ఈ అద్భుత దృశ్యాలను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు.

**సామాన్యులకు అందుబాటులో టికెట్ ధరలు..**

ఇంతటి సాహసోపేతమైన, విలాసవంతమైన ప్రయాణానికి లక్షల రూపాయలు ఖర్చవుతాయని అనుకుంటే పొరపాటే. ప్రయాణికుల సౌకర్యార్థం ఇందులో మూడు రకాల తరగతులు ఉన్నాయి:

హార్డ్ సీట్: ఇది అత్యంత చౌకైనది. దీని ధర కేవలం 212 రూపాయలు (360 యెన్లు) మాత్రమే.

హార్డ్ స్లీపర్: దీని టికెట్ ధర సుమారు 425 రూపాయలు (720 యెన్లు).

సాఫ్ట్ స్లీపర్: ఇది అత్యంత విలాసవంతమైనది. ప్రతి క్యాబిన్‌లో 4 బెర్త్‌లు, టీవీ స్క్రీన్, టేబుల్, ప్రతి ప్రయాణికుడికి ప్రత్యేక ఆక్సిజన్ అవుట్‌లెట్ ఉంటాయి. దీని ధర దాదాపు 675 రూపాయలు (1144 యెన్లు). 20 నుంచి 22 గంటల పాటు సాగే ఈ సుదీర్ఘ ప్రయాణం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక అద్భుతమైన అనుభవంగా మిగిలిపోతుందనడంలో సందేహం లేదు.

## వందే భారత్ బుల్లెట్ ట్రైన్‌పై మరో అప్డేట్.. కేవలం 4 గంటల్లోనే ప్రయాణంఈ రూట్లోనే..













వందే భారత్ బుల్లెట్ రైళ్లను వచ్చే ఏడాదిలో వచ్చే ఏడాదిలో ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. ఈ రైళ్లు అత్యంత వేగంగా ప్రయాణిస్తాయి. ప్రస్తుతం ఉన్న వందే భారత్ రైళ్ల తరహాలోనే వీటి డిజైన్ అనేది ఉంటుంది. కానీ బుల్లెట్ రైళ్ల వేగాన్ని ఇవి కలిగలి ఉంటాయి.

రైల్వేశాఖ వచ్చే ఏడాదిలో బుల్లెట్ రైళ్లను తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా వందే భారత్ బుల్లెట్ రైళ్లను తీసుకురానుంది. ఇప్పటికే వందే భారత్, వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌లు ఉండగా.. ఇప్పుడు వందే భారత్ బుల్లెట్ రైళ్లను కూడా ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. గంటకు 280 కిలోమీటర్ల వేగంగా ఇవి ప్రయాణిస్తాయి. తొలి రైలు ఢిల్లీ-పాట్నా మధ్య ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు

**1 / 5**

ఇటీవల బెంగళూరులోని బీఈఎంఎల్ ప్లాంట్‌ను రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆదిత్య కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఇది ప్రత్యేక కాంప్లెక్స్ కాగా.. ఇక్కడ బీ28 అని పిలవబడే భారత్ మేడ్ బుల్లెట్ ట్రైన్ సెట్ తయారుకానుంది. ఇక్కడ హైస్పీడ్ రూళ్లు, బీ28 రైళ్లు తయారుచేస్తారు. ఈ కాంప్లెక్స్‌లో తయారయ్యే బీ28 ట్రైన్ సెట్‌ను వందే భారత్ బుల్లెట్ ట్రైన్‌గా పిలుస్తున్నారు.

**2 / 5**

స్వదేశీ టెక్నాలజీతో ఈ వందే భారత్ బుల్లెట్ ట్రైన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఈ ట్రైన్ చూడటానికి వందే భారత్ రైలు తరహాలో ఉంటుంది. కానీ బుల్లెట్ రైలు వేగాన్ని పోలి ఉంటుంది. దీని వల్ల ఈ రైలుకు వందే భారత్ బుల్లెట్ ట్రైన్‌గా పిలుస్తున్నారు. ఈ ట్రైన్ తయారీని వేగవంతం చేయాలని అధికారులు భావిస్తున్నారు. వచ్చే ఏడాదికల్లా అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు.

3 / 5

మరోవైపు కాంప్లెక్స్ ప్రారంభోత్సవం అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. బీ28 బుల్లెట్ రైలు అనేది స్వయం సమృద్ధి గల వెర్షన్ అని, బీఈఎంఎల్, ఐసీఎఫ్ సంయుక్తంగా డిజైన్ చేశాయన్నారు. బీఈఎంఎల్‌లోనే దీని తయారీ జరుగుతుందని, బుల్లెట్ రైళ్ల తయారీ కోసమే ప్రత్యేకంగా ఆదిత్య కాంప్లెక్స్ రూపొందించామన్నారు. ఇక్కడ అత్యాధునిక యంత్రాలు ఉంటాయని, అవి అత్యంత ఖచ్చితత్వంతో పని చేస్తాయన్నారు. దీనికి అనుగుణంగానే ఇక్కడ పనులు జరుగుతాయని స్పష్టం చేశారు.

**4 / 5**

వందే భారత్ బుల్లెట్ రైలు బెంగళూరు నుంచి చెన్నైకు 73 నిమిషాల్లో చేరుకుంటుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com